

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## 18న నెల్లూరులో పొట్టిశ్రీరాములు 125వ జయంతి ఉత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మే 15, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం, అమర జీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఈనెల 18న ఉదయం 10 గంటలకు స్టోన్ హౌస్ పేటలోని ఎస్ బి ఎస్ కళ్యాణ మండపంలో జరుగుతాయని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటన లోతెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు 2026 మార్చి 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతాయని తెలిపారు. 18 వ తేదీ నెల్లూరులో జరిగే జయంతి ఉత్సవంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## లక్ష్మీనరసింహ సన్నిధిలో ఎమ్మెల్యే





**వింజమూరు, మే 15, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామం లోని నీలగిరి పర్వతంపై వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుత ఎన్నాయి. అందులో భాగంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని పురష్కరించుకుని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నల్లగొండ గ్రామానికి చేరుకున్నారు. గ్రామ తెలుగుదేశం నాయకులు ఆలయ పాలకమండలి చైర్మన్ ఎల్సీ కొండారెడ్డి ఎదురేగి అపూర్వ స్వాగతం పలికారు. ఆయన స్వగృహంలో స్థానిక దేశం కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం జరిపారు. అనంతరం ప్రత్యేకంగా సుగంధ పుష్ప పరిమళ మాలలతో అలంకరింపబడిన వాహనంపై నుండి ప్రజలకు అభివాదం చేశారు. ఆ విధంగా ఆలయ సన్నిధికి చేరుకున్నారు. ఆలయ స్వామివారి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యులు పూర్ణకుంభంతో ఎదురేగి సాదర స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. ఎమ్మెల్యేకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేసి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శిస్తున్న ఈవెంట్ దగ్గరకు వెళ్లి కళాకారులకు అభివాదం చేశారు. కార్యక్రమాలు ఎలాంటి లోపాలు లేకుండా సజావుగా నిర్వహిస్తున్న పాలక మండలి చైర్మన్ కమిటీ సభ్యులు నిర్వహణ కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, మన్నేటి వెంకటరెడ్డి, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, గూడా నర్సా రెడ్డి, అంకినపల్లె శివ శంకర్‌రెడ్డి, బి.నరసింహా రెడ్డి, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డి, లెక్కల పెద్ద మాలకొండారెడ్డి, రూపినేని వెంకటేశ్వర్లు నాయుడు, పులిచెర్ల వెంకట్ నారాయణరెడ్డి, దేగా మధు యాదవ్, అన్నపురెడ్డి తిరుపాల్‌రెడ్డి, పి.సుబ్రహ్మణ్యం, అంకినపల్లి పెంచల్‌రెడ్డి, మీసాల రామయ్య, వీరంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక దేశం నాయకులు, గ్రామ పెద్దలు, భక్తాదులు తదితరులు ఉన్నారు.

## "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం కల్పించండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "బీట్ ది హీట్" అంశంపై ఈనెల 17 వ తేదీ శనివారం నాడు జరిగే కార్యక్రమాలలో మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు."స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమ నిర్వహణపై నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని టిట్కో గృహ సముదాయాల ప్రాంగణాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టి, సంరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు పాల్గొననున్నారని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ లు శేషగిరి రావు, రహంతు జానీ, శ్రీనివాసులు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డి.ఈ లు, ఏ.ఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గ టీడీపీ మండలాధ్యక్షుల ఏకగ్రీవ ఎంపిక



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంకు సంబంధించి ఐదు మండలాల పార్టీ అధ్యక్షులను కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రోత్సాహంతో జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఐదు మండలాల అధ్యక్షులను ప్రకటించడం జరిగిందన్నారు. పార్టీ మండలాధ్యక్షులుగా ఎన్నికైన వారు తమ శక్తివంచన లేకుండా పనిచేయాలని, కార్యకర్తలను, నాయకులను కలుపుకుని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల చెంతకు చేరేలా కృషి చేయాలని, ఇప్పటివరకు మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తుఆన్నమన్నారు. పాత, కొత్త నాయకులంతా సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. మండల మండల పార్టీ టీడీపీ అధ్యక్షుడుగా కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొడవలూరు మండలానికి నాపా వెంకటేశ్వర్లు నాయుడు, విడవలూరు మండలానికి ఏటూరి శ్రీహరిరెడ్డి, ఇందుకూరుపేట మండలానికి ఏకొల్లు పవన్‌రెడ్డి, బుచ్చి మండల గౌరవాధ్యక్షుడుగా టంగుటూరు మల్లారెడ్డి, అర్బన్ అధ్యక్షుడుగా గుత్తా శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులుగా బెజవాడ జగదీష్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## బుచ్చిలో దారుణ హత్య



**బుచ్చి మే 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని గోపాలపురం పంటపొలాల వద్ద వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం జరిగింది. ఇన్‌చార్జి కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు సోము మల్లికార్జునరెడ్డి అనే రైతు పంట పొలాల వద్ద హత్యకు గురై పడి వున్నట్లు ఆయన తెలిపారు. మల్లికార్జునరెడ్డి భార్య పిర్యాదు మేరకు హత్యగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అయితే ఆయన సోదరుడికి మృతుడికి ఆస్తి విషయంలో వివాదాలు ఉన్నాయని తెలిపారు. అయితే హత్యకు గల కారణాలు ఏమిటి అన్న విషయం అన్ని కోణాలలో



వరిశీలిస్తావంని అన్నారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని డాగ్ స్క్వాడ్ పరిశీలించింది. మృతుడికి బలమైన గాయం తలకు తగిలినట్లు పోలీసులు గుర్తించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే 15, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 47.682టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టాకు 5730, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.872 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## 399 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**పాల్గొన్న :- ❖ ఎంపీ వేమిరెడ్డి ❖ మంత్రి నారాయణ ❖ ఎమ్మెల్యే కోటంరెడ్డి ❖ ఎమ్మెల్సీ బీదా**





**నెల్లూరు, మే 15, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గంలో 41 కోట్ల 32 లక్షల రూపాయలతో చేపట్టిన 399 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్రలతో కలిసి మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో కార్యకర్తల కోలాహలం మధ్య రెండు కిలోమీటర్లు సాగిన రోడ్ షో సాగింది. రూరల్ నియోజకవర్గ వాసులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగూరు నారాయణ పట్టుదల గల వ్యక్తి అన్నారు. అమరావతి అభివృద్ధికి అలుపెరగని కృషి చేస్తున్నారన్నారు. అనుకొన్నది సాధించే వరకు నిద్రపోరన్నారు. అలాంటి అంకితభావం ఉన్న నారాయణ మంత్రిగా ఉండటం మన అదృష్టమన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో మంత్రి పొంగూరు నారాయణదే అగ్రస్థానమన్నారు. రూరల్ అభివృద్ధిలో నాది పోస్ట్ మాన్ డ్యూటీ మాత్రమేనన్నారు. మంత్రి పొంగూరు నారాయణ సంపూర్ణ సహకారంతోనే అన్ని సాధించగలిగా అన్నారు. గతంలో మంత్రితో కలిసి పని చేసే అవకాశం లేక బాధపడ్డానన్నారు. టీడీపీ ఎమ్మెల్యేగా గెలవటంతో ఇప్పుడు ఆ బాధ తీరిపోయింది. అభినందన లేఖ పంపిన సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. అమరావతి నిర్మాణంతో సీఎం చంద్రబాబు, మంత్రి పొంగూరు నారాయణ చరిత్రలో నిలిచిపోతారన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 41 కోట్ల 32 లక్షలతో చేపట్టిన 399 అభివృద్ధి పనులను 60 రోజుల్లో పూర్తి చేయటం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిబద్ధతకు నిదర్శనమన్నారు. పట్టుదలతో శ్రీధర్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. ఏడాదిలోపే రూరల్ నియోజకవర్గంలో 231కోట్ల 78లక్షలతో 816 అభివృద్ధి పనులు జరిగాయి. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పట్టుదల, కృషితో 399 పనులకు ఈ రోజు ఒకే సారి ప్రారంభోత్సవం చేయటం అభినందనీయం అన్నారు. కొండాయపాలెం, భక్తవత్సల నగర్ రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు శ్రీధర్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నం కూడా త్వరలో ఫలిస్తుందన్నారు. గత ప్రభుత్వం పరిపాలన చేత కాక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. పరిశ్రమలు వెళ్లిపోవటంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. మున్సిపల్ శాఖ నిధులను కూడా దారి మళ్లించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో రాష్ట్రంలో దార్శనికపాలన సాగుతోంది. అధోగతి పాలైన ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు సీఎం అవిశ్రాంత కృషి చేస్తున్నారు. 8500 కోట్లతో మున్సిపల్ శాఖలో అమృత్ స్కిమ్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. టీడీపీ హయాంలో నెల్లూరులో రూ.5800 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. మాకు మంచిపేరు వస్తుందన్న అక్కసుతో గత ప్రభుత్వం వాటిని నిలిపేసిందన్నారు. మున్సిపల్ శాఖకు వర్తించే పార్లమెంట్ యాక్ట్‌ను కూడా తుంగలో తొక్కారన్నారు. ఏ మున్సిపాలిటీ నిధులు ఆ మున్సిపాలిటీ అభివృద్ధికే కేటాయించేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు. హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ ఒక్క రూపాయికే కేటాయిస్తామన్నారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ ఒక్క రూపాయకే కేటాయిస్తామన్నారు. నెల్లూరులోని 54 డివిజన్లలో సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు.

## నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే నా లక్ష్యం

### మంత్రి పొంగూరు నారాయణ





**నెల్లూరు, మే 15, ప్రభాతవార్త-వైద్యం** నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను అందించడమే లక్ష్యం అని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. నెల్లూరులోని వీఆర్ హైస్కూల్‌ను కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రంలోనే ఒక బెస్ట్ స్కూల్‌గా తీర్చిదిద్దుతానని ఆయన వెల్లడించారు. వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను గురువారం మంత్రి నారాయణ పరిశీలించారు. తొలగించిన భవనాల స్థానంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కాపౌండ్ వాల్ పటిష్టంగా నిర్మించాలని ఆదేశించారు. సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు పేద పిల్లల కోసం నగరం నడి బొడ్డులో ఉన్న వీఆర్ హైస్కూల్‌ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చానని, దాని ప్రకారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో నెల్లూరు నగరంలో 94 వేల ఇళ్లు ఉండగా 84 వేల ఇళ్ళు తిరగానని, పేద పిల్లల చదువుల దుస్థితి స్వయంగా చూసిన తరువాత వాళ్లందరికి కార్పొరేట్ తరహాలో విద్యాలయం ఏర్పాటు చేయాలని ఆలోచన వచ్చిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువున్న పిల్లలకే వీఆర్ హైస్కూల్‌లో అవకాశం కల్పిస్తామన్నారు. ఏడాదికి వెయ్యి మంది చొప్పున ఐదేళ్లకు ఐదు వేల మంది పేద పిల్లలకు అడ్మిషన్ కల్పిస్తానన్నారు. స్కూల్‌కు దగ్గరగా ఉన్న 6 నుండి 10 తరగతులు చదివే పిల్లలకు సైకిల్స్ ఇస్తామని, మరి కొంత మందికి ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ కల్పిస్తామని, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచిత పౌష్టికాహారం అందిస్తామన్నారు. కార్పొరేట్‌ను తలదన్నే రీతిలో సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పాడుబడ్డ భవనాలు తొలగించి ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నెలఖరులోపు పనులన్నీ పూర్తవుతాయన్నారు. జూన్ 12 నాటికి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోనే మోడల్ స్కూలగా వీఆర్ రూపాంతరం చెందబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమీషనర్ నందన్, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎన్సీసీ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహణ



**నెల్లూరు కలెక్టరేట్, మే 15, ప్రభాతవార్త** జిల్లాలో ఈనెల 19 నుండి ప్రారంభమయ్యే పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులందరూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా, అలాగే ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. హాల్ టికెట్ చూపించిన విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 19 నుండి 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పదోతరగతి అడ్వాన్స్డ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 38 సెంటర్లలో 5422 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు ఏపి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్‌స్కూల్ టెన్త్ పరీక్షలకు 745 మంది విద్యార్థులకు 12 సెంటర్లు, ఓపెన్‌స్కూల్ ఇంటర్ పరీక్షలకు గానూ 949 మంది విద్యార్థులకు 6 సెంటర్లు ఎంపిక చేసినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలెటర్లు, పరీక్షల తనిఖీ బృందాలను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు, మున్సిపల్, విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పోలీసు, ఆర్ టి సి అధికారులు పాల్గొన్నారు.

## అందరికీ ఇళ్లు పథకంలో పేదలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మే 15, ప్రభాతవార్త:** అందరికీ ఇళ్ళు పథకంలో పేదలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు నోడల్ అధికారి కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, నగర, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు పొందిన వారికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, పట్టణ ప్రాంతాల్లో టిడ్కో లేదా గేలితే ఇల్లు మంజూరు చేస్తారన్నారు .గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకపోతే ప్రభుత్వం భూములు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జీవితకాలంలో ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఇంటి స్థలం ఇవ్వబడుతుందని,ఒకసారి స్థలం పొందినవారు మరలా పొందకుండా ఆధార్, రేషన్ కార్డు స్థలానికి లింక్ చేయ బడుతుందనీ అన్నారు. ఇల్లు మంజూరైన రెండు సంవత్సరాల్లో ఇంటిని నిర్మించుకోవలసి ఉంటుందన్నారు. ఇంటి స్థలం పొందాలంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని రాష్ట్రంలో ఎక్కడ ఇల్లు కానీ స్థలం కాని ఉండ కూడదనీ, గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇల్లు పొంది ఉండకూడదన్నారు. మెట్ట భూమి ఐదు ఎకరాలు పైగా, మాగాణి 2.5 ఎకరాల పైగా ఉన్నవారు అర్హులు కారని తెలిపారు. లబ్ధిదారులు వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కోసం అధికారులు జాబితా గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామ/ వార్డు సభ లబ్ధిదారుల ను ఎంపిక చేస్తుందన్నారు. లబ్ధిదారుల జాబితా జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం సంబంధిత తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు పంపబడతాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో వీటిని పరిశీలించడానికి కమిటీలు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 1221 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల్లో 417 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇంకా అర్హులైన పేదలు ఇళ్ల స్థలాల కోసం త్వరగా దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు.

## పాఠ్యపుస్తకాలను పరిశీలించిన ఎంఈఓ



**ఉదయగిరి, మే 15, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు 1 నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం గాను ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు అభ్యసించే విద్యార్థుల కొరకు ప్రభుత్వం వారు 14004 పుస్తకాలు పంపిణీ చేశారని ఈ పుస్తకాలను సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర పథకం ద్వారా అన్ని పుస్తకాలు వచ్చిన తదుపరి పంపిణీ చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో తప్ప ప్రైవేటు పాఠశాలలో ఈ ఉచిత పాఠ్య పుస్తకాలు విద్యార్థుల వద్ద ఉండరాదని ప్రైవేటు పాఠశాలలో ఈ ఉచిత పాఠ్య పుస్తకాలు విద్యార్థుల వద్ద ఉంటే విచారించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఆటోలో వెళుతూ ప్రమదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి

**కావలిరూరల్, మే15 ప్రభాతవార్త** : కావలిరూరల్ మండలం కొత్తసత్రం గ్రామానికి చెందిన డోకి రవికుమార్(36) కావలి తుమ్మలపెంట రోడ్డులో ఆటోలో వెళుతూ ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందడం జరిగింది. కావలి రూరల్‌పోలీసుల సమాచారం మేరకు మృతుడు డోకి రవికుమార్ వ్యవసాయం చేసుకుంటూ ఆకుకూరలు పండించుకుంటూ కావలిలో అమ్ముకుంటూ జీవనం సాగించేవాడని ఈ క్రమంలో గురువారం ఉదయం కొత్తసత్రం నుండి అదే గ్రామానికి చెందిన అరగల పొట్టెయ్య ఆటోలో కావలికి వస్తుండగా మార్గమధ్యంలో జారిపడి తలకు దెబ్బలుతగలగా చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు ఆటోలో తీసుకురావడం జరిగిందన్నారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారన్నారు. మృతుడు రవికుమార్‌కు భార్య చంద్రకళ, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వేలంపాట



**విడవలూరు, మే 15, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం గ్రామంలో వెలసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు జూన్ 16 నుండి స్వామివారి ప్రారంభోత్సవ సందర్భంగా తాత్కాలిక అంగళ్లు, రంగుల రట్నాలు, టెంకాయలకు సంబంధించి వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ పాటల్లో గత ఏడాది నాలుగు లక్షల 12,500 కాగా, ఈ ఏడాది ఏడు లక్షల 52 వేల రూపాయలు, ఆదాయం మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు రావడం జరిగిందని ఆలయ నిర్వహణ అధికారి రామకృష్ణ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగుల రట్నాలు వాయిదా వేయడం జరిగింది. నాయకులు ఆవుల వాసు, భాష, టీపీ గూడూరు మండలం నిర్వహణ అధికారి చందన, సంతపేట గ్రూప్ ఆలయ అధికారి కృష్ణ ప్రసాద్, యూత్ ఫౌండేషన్ అధినేత వనమాల జనార్ధన్, గ్రామ పెద్దలు సురేష్, బాబు, జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, కాపులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి చిన్న తల్లి మృతిపై పరామర్శ



**విడవలూరు, మే 15, ప్రభాతవార్త:** మండలం గాదెలదిన్నె గ్రామానికి చెందిన జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య చిన్న తల్లి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడంతో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా సర్పంచ్ తుమ్మల వెంకటేశ్వర్లు కొద్దిరోజుల నుండి గొంతు సంబంధిత అనారోగ్యంతో ఆరోగ్య పరిస్థితి పై వారి నివాసంలో విశ్రాంతి తీసు కుంటున్న ఆయనను కూడా పలకరించారు. రామతీర్థం, పాతూరు గ్రామాలలో వైసిపి నాయకులు నిమ్మల కృష్ణయ్య, నాటారు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, గొల్లపల్లి విజయ్ కుమార్, విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, బుచ్చం గారి తిరుపతి, నెల్లూరు చెంచురత్నం తదితరులు పాల్గొన్నారు.

## మూడునాళ్లకే మూత బడ్డ చలివేంద్రం



**మనుబోలు మే 15 ప్రభాతవార్త :** వేసవి ఎండలు మండుతుండడంతో ప్రజల దాహాన్ని తీర్చేందుకు మనుబోలు ఎంపిడిఓ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు .అయితే ఆ చలివేంద్రం మూడు నాళ్ళ ముచ్చటైపోయింది. చలివేంద్రం ప్రచారలకుపరిమితమైంది. అక్కడ కుండలు లేవు,నీరులేదు. అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. మండలంలో ఎక్కడ దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన దాఖలాలు కూడా లేవు.పేద ప్రజలు మండల కేంద్రానికి వచ్చి వాటర్ బాటిల్స్ కొనలేక దాహం తీరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇకనైనా పాలకులు,అధికారులు స్పందించి చలివేంద్రాలు పెట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

## వడ్లు రాశులకు రక్షణ కల్పించాలని రైతులు వేడుకోలు



**దగదర్తి, మే 15, ప్రభాతవార్త** : దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామస్తులు కొంత మంది కొంత పొలాన్ని కౌలుకు తీసుకుని పండించి గిట్టుబాటు ధరలు లేక రాశులు స్టాక్ చేసి ఉంచటం జరిగింది. మొత్తం 11 రాశులు ఉన్నాయి. ఈ మధ్య మూర్తిరాజు సంగం ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పూట గడ్డివాములు తగలపెడుతున్నారు. గత రాత్రి ఉలవపాళ్ళలో కూడా గడ్డివామి తగలబెట్టారు. కానీ ఎవ్వరు పట్టించుకోని పరిస్థితి. వడ్లు రాశులను కూడా తగలబెడతారోనని కౌలు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణం అధికారులు విచారణ జరిపి కౌలు రైతులకు అండగా ఉండాలని కోరుతున్నారు.

## అభివృద్ధికి చిరునామా నెల్లూరు రూరల్ ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, మే 15, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరు స్రవంతి, టీడీపీ నాయకులు గిరిధర్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా భారీగా చేపట్టిన ర్యాలీలో ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఏకైక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అని కొనియాడారు. రూ.41 కోట్లతో 339 అభివృద్ధి పనులు కేవలం 60 రోజుల్లోనే పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.231 కోట్లు సాధించడం చిన్న విషయం కాదన్నారు. శ్రీధర్‌రెడ్డి అనుకుంటే తప్పకుండా సాధించి తీరతాడని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఉన్నతస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసి పరిశ్రమలు వచ్చే అవకాశం కల్పించారన్నారు. ఇటీవల రూరల్ లోని ఆమంచర్లలో 60 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన చేశారన్నారు. వీటి ద్వారా స్థానికంగా వేలాదిమందికి ఉద్యోగాలు దొరుకుతాయని వివరించారు. ఈ సందర్భంగా వేదికపై ఉన్న జిల్లా కలెక్టర్‌కు ఎంపీ వేమిరెడ్డి ఈఎస్ఐ హాస్పిటల్ సిబ్బందికి వసతి ఏర్పాటుకు ఒక ఎకరా స్థలం అవసరమని తెలిపారు. హాస్పిటల్ నిర్మాణానికి స్థలం ఉందని, సిబ్బందికి వసతికి ఏర్పాటుకు స్థలాభావం ఉందన్నారు. తమరు పరిశీలించి ఎకరా స్థలం పరిశీలించి తెలియజేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థలాన్ని పరిశీలించి తమ దృష్టికి తెస్తామని తెలిపారు.

## ఈ ఘనత ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికే సాధ్యం



**నెల్లూరు రూరల్, మే 15, ప్రభాతవార్త :** 32వ డివిజన్ వివేక కాలనీలో రోడ్డు ఓపెనింగ్ కార్యక్రమం జరిగినది నెల్లూరు రూరల్ నియోజకవర్గం మొత్తం 339 పనులు గాను 41 కోట్ల 32 లక్షల వ్యయంతో దేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా మా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాత్రమే చేయగలిగే గిన్నిస్ బుక్ రికార్డు ఎక్కినారు ఈ ఘనత ప్రజల మనిషి నిత్యం ప్రజల యొక్క అభివృద్ధి కొరకు పాటుపడే మా అన్నని శ్వాసతో ఎమ్మెల్యే గానే చూడాలని కోరికతో యావత్ నెల్లూరు రూరల్ నియోజకవర్గం మొత్తం ఆకాంక్షిస్తుంది. అభివృద్ధి చేసే వారికి మాత్రమే నెల్లూరు రూరల్ నియోజకవర్గం పట్టం కడుతుందని చెప్పడం జరుగుతుంది. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రోడ్డు రిబ్బన్ కటింగ్ గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాలకీర్తి రవి చేయగా చీఫ్ గెస్ట్‌గా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.కె.ఖాసీం, వివేక కాలనీ వాసులు పాల్గొని జయప్రదం చేసారు.

## టిడిపి నేతలలో అంతర్మధనం



**బుచ్చి మే 15 ప్రభాతవార్త :** మొదటి నుండి పార్టీని కనిపెట్టుకొని ఉన్నాం. ప్రతిపక్షంలో ఎన్నో సమస్యలు ఎదుర్కున్నాం.. పార్టీకోసం అహర్నిశలు కష్టపడ్డాం.... కానీ కమీటిల విషయంలో అన్యాయం జరిగిందంటు పలువురు సీనియర్ టిడిపి నాయకులు వాపోతున్నారు. పార్టీ పెట్టినప్పటి నుండి పార్టీలోనే ఉన్నాం. ఎప్పుడు పార్టీ మారలేదు. కనీసం పార్టీ కమీటిలలో కూడా మాకు సముచిత స్దానం దక్కలేదని పలువురు సీనియర్ టిడిపి నాయకులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి నుండి పార్టీని కనిపెట్టుకొని ఉన్నవారికి సముచిత స్దానం కల్పించమంటే అది జరగలేదని ఒక సీనియర్ నేత బాహాటంగా ఆవేదన వ్యక్తం చేశాడు.. ఇక రాజకీయాలు చేయనక్కర్లలేదంటు వ్యాఖ్యానిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జెండా తప్ప ఏనాడు మరో జెండా భుజాన వేత్తుకోని మాకు నేడు పార్టీలో గుర్తింపు లేదని వ్యాఖ్యానించడం కొసమెరుపు .

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

– రాష్ట్ర మత్స్యకారుల యూనివర్శిటీ కాంట్రాక్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ డిమాండ్



**ముత్తుకూరు, మే 15, ప్రభాతవార్త :** ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వారిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర మత్స్యకారుల యూనివర్శిటీ కాంట్రాక్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ డిమాండ్ చేసారు. గురువారం ఏపిఎఫ్‌యు కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ దేశ వ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలుపుతూ సమ్మె నోటీసులు విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలు, సంస్థలు ప్రభుత్వ పదకాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, అప్కాస్, ఏజెన్సీలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు 20వ తేదిన సమ్మె నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

**నెల్లూరు, మే15, ప్రభాతవార్త - వైద్యం** : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగానెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్, లేక్ వ్యూ కాలనీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొని, అభివృద్ధి పనులను ప్రారంభించిన నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి షంషుద్దీన్, స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి, కోఆప్షన్ మెంబర్ షేక్ మహీదా, 35వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు బర్నాబాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు యాకసిరి శరత్ చంద్ర, గూటూరు శ్రీధర్ నాయుడు, ప్రశాంత్‌కిరణ్, రూరల్ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బిల్లుపాటి(మిర్చి) రవి, టీడీపీ నాయకులు చీపి నాపి రవి, గురవయ్య, అంకోష్ నాయుడు, కుమార్ రాజా, ముని, వాదనాల వెంకటరమణ(చిట్టి), ప్రసాద్, గిరీష్, గుర్రాల శ్రీను, ఆరిఫ్, షఫీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**వింజమూరు, మే 15, ప్రభాతవార్త :** వింజమూరు తహశీల్దార్ కార్యాలయ సమీపంలో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శుక్రవారం ఉదయం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేయనున్నారని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావులు తెలిపారు. సుమారు రూ.61 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం కానున్న ఈ భవనానికి పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు డీఈ జానకి రామిరెడ్డి, ఏఈ భరత్‌లు గురువారం స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, భోజనపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ మండలాలకు పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వారికి మా హృదయపూర్వక అభినందనలు



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, మంత్రివర్యులు నారా లోకేష్ యువనాయకత్వంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రోత్సాహంతో, నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండలాల అధ్యక్షులను ప్రకటించడం జరిగింది. ఇక ఆయా మండలాలకు కింద పేర్కొన్న వ్యక్తులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా పరిగణించబడతారు. పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి మా హృదయపూర్వక అభినందనలు. పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారు తమ శక్తి వంచన లేకుండా పనిచేయాలని, కార్యకర్తలను నాయకులను కలుపుకొని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను. అలాగే ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల చెంతకు చేర్చేలా కృషి చేయాలని ఆశిస్తున్నాను. ఇప్పటివరకు మండల అధ్యక్షులుగా పనిచేసిన వారి సేవలకు సర్వదా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పాత, కొత్త నాయకులందరూ సమన్వయంతో కలిసికట్టుగా పని చేసి ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు తీసురావాలని ఆకాంక్షిస్తున్నాను.

## ఘనంగా బుర్రా మధుసూదన్‌యాదవ్ జన్మదిన వేడుకలు



**కందుకూరు, మే 15, ప్రభాతవార్త :** మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ 54వ జన్మదినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు పార్టీ కార్యకర్తలు ఘనంగా వేడుకలు బుధవారం నిర్వహించారు. కందుకూరు పట్టణం పామూరు రోడ్డులో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో భారీ కేక్‌లు కట్ చేసి మధుసూదన్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల సందర్భంగా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బుర్రా జన్మదిన వేడుకలు



**ఉలవపాడు, మే 15, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఆదివారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, సీనియర్ నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, ఎంపీటీసీ రాధా మాధవి, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ భాష ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో కందుకూరు గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల అధ్యక్షులు ఆదాం, రాజశేఖర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ధనకోటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నవీన్, ఐటీ వింగ్ అమర్నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జైరామ్, హరిబాబు, మండల కమిటీ సభ్యుల వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రత్నం, రమేష్ వర్మ, శ్రీను, మధు, సుల్తాన్, దస్తగిరి, వెంగళరావు, వెంకటేష్, సుధాకర్, ప్రకాశం, రాము, బాలకోటయ్య, షాహుల్, శ్రీహరి, మాధవ, వాలెంటర్ వింగ్ రాంబాబు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన



**ఉలవపాడు, మే15, ప్రభాతవార్త :** మండలంలోని భీమవరం, కృష్ణాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ బాబురావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవినీతి జరగకూడదని, ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పని చేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయాలి



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం మండలంలోని అన్ని పంచాయతీల్లో పారదర్శకంగా జరపాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని భవనాల వేడిని తగ్గించడానికి, జవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి , తోట పని, తోటల పెంపకం పై కప్పులో ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. నీడ నిచ్చే చెట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటిని ఆదా చేయడానికి పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు గృహాలపైకప్పులపై సౌర ప్రతిభింభించే తెల్లని పెయింట్‌లను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## పంచాయతీలో పందులు సంచరించడానికి వీలు లేదు



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడా కూడా పందులు సంచరించడానికి వీలు లేదని, ఈ మేరకు పందుల యాజమానులు తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్య దర్శి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు పందుల యాజమానులతో పందులను పట్టించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడైనా పందులు సంచరిస్తే సంబంధిత పందుల యాజమానులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల కృష్ణకిషోర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, నాగేశ్వరరావు స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## 20వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**కావలిరూరల్, మే15 ప్రభాతవార్త :** ఈ నెల 20వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గురువారం కావలి షాదీమందిర్‌నందు కార్మికసంఘాల ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు సిఐటియు వసుంధరదేవి, ఎఐటియుసి మల్లి అంకయ్య, ఎఐయఫ్‌టియు న్యూ యల్.శ్యామల అద్యక్షవర్గంగా వ్యవహరించడం జరిగింది. ఈ సదస్సుకు హాజరైన సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడారు. కేంద్రంలో పరిపాలిస్తున్న కేంద్రప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కొరకు పనిచేస్తున్నదని, ప్రమాదకరమైన నాలుగు లేబర్‌కోర్సులను తెచ్చిందని తెలియచేశారు. వీటివలన కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటాయని తెలిపారు. ఎన్నోపోరాటాలు చేసి సాధించుకున్న కార్మికచట్టాలు ఈ లేబర్‌కోర్సులను కార్మిక చట్టాలు నిర్వీర్యమయ్యే ప్రమాదముందని తెలియచేశారు. పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నదని తెలియచేశారు. కేంద్రప్రభుత్వం సమానపనికి సమానవేతనం కనీసవేతనం 26వేల రూపాయలు అమలు చేయకుండా విద్యుత్, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, స్టీల్‌ప్లాంట్‌లాంటి ఇంకా మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందని తెలియచేశారు. పరిపాలించే పాలకులు పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేడమే వారిపనిగా పెట్టుకుని కార్మికులను కష్టాలలోకి నెడుతున్నారని తెలియచేశారు. కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ కార్మికవ్యతిరేక పాలన సాగిస్తుందని తెలియచేశారు. ఈ ప్రమాద కరమైన విధానాలకు కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగించి కేంద్రప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్‌కిషోర్ మాట్లాడారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఉన్నచ ట్టాలను మార్పుచేస్తూ కార్మికులకు ప్రమాదకరమైన చట్టాలు తీసుకువస్తుందని తెలియచేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ కార్మికవ్యతిరేకపాలన సాగిస్తున్నాయని, కార్మికులు ఎదుర్కొ ంటున్న సమస్యలు పరిష్కరించకుండా అంబాని, ఆదాని లాంటివారికి లాభాలు చేకూర్చేందుకు ప్రైవేటీకరణవైపు పరుగులు తీస్తున్నాయని తెలియచేశారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీ కేంద్రకార్మికసంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో అన్నిరంగాల కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎఐయఫ్‌టియు న్యూ యల్. లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఎఐటియుసి నాయకులు రాజగోపాల్, కోపర్తి నాగరాజులు ప్రసంగించారు. ఈ సదస్సులో సిఐటియు, ఎఐటియుసి, అనుబంధసంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలన



**అనుమసముద్రంపేట, మే15, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన సబ్సిడీ రుణాల దరఖాస్తులను బ్యాంక్ మేనేజర్లు పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన బ్యాంక్ రుణాలను పొందేందుకు మండలానికి 11 టార్గెట్ కాగా 62మంది దరఖాస్తు చేసుకున్నారని వారిలో 48మంది దరఖాస్తు దారులు హాజరయ్యారన్నారు. ఈకార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్లు వెంకటేశ్వరరావ్, తిలక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కృష్ణమణి , పంచాయతీకార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**అనుమనముద్రంపేట, మే15, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని చిరమనగ్రామ పొలాల్లో ఓ పేకాట స్థావరంపై గురువారం ఏఎస్‌పేట ఎస్ఐ ఎ.సైదులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 88,680రూపాయలు నగదు, 5మోటార్‌బైక్‌లు, 6సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని , వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినవారెవరైనా కఠినచర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ పవన్‌కుమార్, షబ్బీర్‌బాషా, రామచంద్రయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ టిడిపి అధ్యక్షుడిగా ముక్కు పుల్లయ్య



**అనంతసాగరం, మే 15, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల గ్రామ టిడిపి అధ్యక్షుడిగా ముక్కు పుల్లయ్య ఎన్నికయ్యారు. ఈసందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడతూ తనను నూతన టిడిపి గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన మాజీ సర్పంచ్ ఉప్పల విజయకుమార్‌కు , మాజీ ఎంపిటిసి సభ్యులు ఏగు పెంచలయ్యకు నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ నూతన కమిటీతో త్వరలో సమావేశం నిర్వహించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## రైతులకు దాణా పంపిణీ




**లేగుంటపాడు(కోవూరు,) మే 15 ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖ అధికారుల ఆదేశాల మేరకు పశువుల దాణాను అర్హత కలిగిన రైతులకు పంపిణీ చేయడం జరిగిందని లేగుంటపాడు పశు వైద్యులు ప్రీతి సాల్మన్ తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య సూచనల మేరకు తెల్ల రేషన్ కార్డు కలిగి పాడి పశువులు కలిగిన అర్హుఐన పశు పోషకాలకు దాణాను ఒక్కో రైతుకు 150 కేజీల చొప్పున 50 శాతం సబ్సిడీతో అంతజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఒక్కో రైతుకు 50 కేజీల బస్తా మాత్రమే పశు సంవర్ధక శాఖ అధికారుల సూచనల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరులోని బైపాస్ రోడ్డులో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా టి. సోలం కవిత దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గ్రంథాలయాల్లో అనేక మంది మహనీయుల జీవిత చరిత్రలతో పాటు చరిత్ర పుస్తకాలు ఉంటాయని, ప్రతి విద్యార్థి ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యా యులు రంగారెడ్డి తెలిపారు. గురువారంs గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు గ్రంథాలయానికి సంబంధించి పలు విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పుస్తక పఠనం చేయడం ద్వారా విద్యార్థులకు మేదస్సు మరింత ద్విగునీకృతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా పిల్లల చేత డ్రాయింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ వేసవిలో విద్యార్థులు బయట తిరగకుండా గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి తెలిపారు.

## కుటుంబ వ్యవస్థను అందరూ కాపాడుకోవాలి



**కావలిరూరల్, మే15 ప్రభాతవార్త :** కుటుంబ వ్యవస్థను అందరూ కాపాడుకోవాలని, కాపాడుకుంటేనే సమాజానికి ఉన్నత భవిత ఉంటుందని కావలి కలయిక విజ్ఞానకేంద్రం నిర్వాహక కమిటి బాధ్యులు ఇలింద్రలావణ్య, జి.రాంప్రసాద్, గ్రాంధాలయ ఇన్‌చార్జి ఎన్.సాయిరాంప్రసాద్, అడ్వైజర్ సి.శారద, ప్రముఖ గాయకులు యస్.రామచంద్రరావు, డ్రాయింగ్ మాస్టర్ యం.రజనికాంత్, తల్లిదండ్రుల ప్రతినిధులు దీప్తి, కిరణ్‌కుమార్, చెన్నా వెంకటరామయ్యలు తెలియచేశారు. ప్రపంచ కుటుంబదినోత్సవం సందర్భంగా కావలి రామ్మూర్తిపేటలోని కలయిక విజ్ఞానకేంద్రంనందు గురువారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. భారతదేశం తన సాంస్కృతిక వారసత్వంగా కుటుంబవ్యవస్థను తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్నదని తెలియచేశారు. రేపటిపౌరులైన ఈ నాటి విద్యార్థులు చదువుతోపాటు కుటుంబంలో పిల్లల పెంపకం విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలియచేశారు. నేటి సమాజంలో పిల్లలు పెడదారులు తొక్కకుండా కుటుంబంలోనే ప్రేమాభిమానాలతోపాటు నైతిక విలువలు, సామాజిక విలువలు నేర్పించాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులను చూసి ఎన్నో అనుకరిస్తారని పెద్దలను గౌరవించడం, ఇంటిపనుల్లో భాగం పంచుకోవడం, ఆడ, మగ పనులు అనిచూడకుండా ఇంటిపనులు, బయటిపనులు అమ్మాయిలకు, అబ్బాయిలకు సమానంగా నేర్పించాలని తెలియచేశారు. నిజం చెప్పడం, సరైన ప్రవర్తన తాము పాటిస్తూ పిల్లలకు నేర్పించాలని కుటుంబంయొక్క పెంపకం ఫలితం అని తెలియచేశారు. సమ్మర్‌క్యాంప్‌నందు ప్రతిరోజూ క్లాసుల తర్వాత చల్లని మజ్జిగ పిల్లలకు ఇస్తూ ఆరోగ్యాన్ని గమనించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేస్తున్నారని తెలియచేశారు. ఈ శిబిరంలో 140 మంది పిల్లలు చేరారని ఒక్కొక్క శిక్షణలో 50 మంది హాజరు అవుతున్నారని గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు వరకు, సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల మధ్య వచ్చి చదువుకోవచ్చునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట మండల టీడీపీ అధ్యక్షుడిగా ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి నియామకం



**ఇందుకూరుపేట, మే 15, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ అధిష్టానం నుండి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇందుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తానని తెలియజేసుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా నన్ను రాజకీయంగా వెన్ను తట్టి ప్రోత్సహించే సోదర సమానులు, శ్రేయోభిలాషులు సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల టీడీపీ కన్వీనర్‌గా ఎన్నికైన ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డికి పలువురు నాయకులు శుభాకాంక్షలు



**ఇందుకూరుపేట, మే 15, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండల టీడీపీ కన్వీనర్‌గా ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డిని శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకందేలా కృషి చేస్తానని తెలిపారు. టీడీపీ మండల కన్వీనర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మర్యాదపూర్వకంగా నిడిముసిలి సర్పంచ్ దువ్వూరు పావని మధుసూదన్‌రెడ్డి దంపతులను కలిశారు.

## కావలి మండల సర్వసభ్య సమావేశం మళ్లీ వాయిదా

**కావలిరూరల్, మే15 ప్రభాతవార్త :** కావలి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం జరగవలసిన మండల సర్వసభ్యసమావేశం మరలా వాయిదా పడింది. ఈ నెల 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం కావలి మండలపరిషత్ అద్యక్షురాలు ఆలూరి కొండమ్మ అద్యక్షతన నిర్వహించగా ఎంపిటిసిలు హాజరుకాకపోవడంతో కోరం లేక 15వ తేదీ గురువారానికి వాయిదా వేయడం జరిగింది. మరలా 15వ తేదీ గురువారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం ఎంపిటిసిలు గైర్హాజరు కావడంతో రెండవసారి కూడా కోరంలేక సమావేశాన్ని వాయిదా వేయడం జరిగింది.

## 21 నుంచి హనుమజయంతి ఉత్సవాలు

**బిట్రగుంట మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని శ్రీ చెన్న కేశవస్వామి శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుండి 22వ తేదీ వరకు హనుమజయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందిఅని ఆలయట్రస్టీ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, పల్లకిసేవ కార్యక్రమాలు జరుపుతారని తెలిపారు. 22వ తేది హనుమజయంతి సందర్భంగా సామూహిక సిందురార్చన, భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయని వీటిలో భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**తోటపల్లిగూడూరు, మే 15, ప్రభాతవార్త :** కార్మిక చట్టాలను మార్చాలని కార్మికులకు అమలు అవుతున్న కొద్దిపాటి సంక్షేమ చర్యలను నిరాకరించాలని లక్ష్యంతో కొత్త లేబర్ కోడ్‌లను తెస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా తోటపల్లిగూడూరు మండలం నరకూరు సెంటర్లోని భవన నిర్మాణ కార్మికులతో సీఐటీయు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అన్నం పొట్టయ్య, వెంకటశేషయ్య నర్కూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరుశురామయ్యల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. సీఐటీయు మండల కార్యదర్శి మారబోయిన రాజ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు కేరళ రాష్ట్రంలో మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలో అరకొరగానే అమలవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను మొత్తంగా ఆపేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తేబోతున్న లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మొత్తంగా ఆగిపోతాయని సంవత్సరాలు తరబడి పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డులు నిర్వీర్యం కాకూడదంటే కేంద్రం తెస్తున్న లేబర్ కోడ్‌లను అమలులోకి రాకుండా కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అన్నం పుట్టయ్య, మారుబోయిన వెంకటశేషయ్యలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలుగా ఏర్పాటు చేసిన చట్టం నీరుగారి పోతుందని గతంలో 10 లక్షలు పైబడి నిర్మాణం ఉన్న యజమానులు ఒక శాతం కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయటానికి వీలుగా వెల్ఫేర్ బోర్డుకి చెల్లించేవారని కేంద్రం తెస్తున్న కొత్త లేబర్ కోడ్‌ల వల్ల 10 లక్షల రూపాయల నిర్మాణ వ్యయాన్ని రూ.50లక్షల రూపాయలకు పెంచాలని ప్రతిపాదించారని నిర్మాణ వ్యయం ఎంత ఉన్నది అనేది అనేది ఎటువంటి ప్రామాణికాలు పాటించకుండా యజమాని సొంతంగా ప్రకటించుకునే స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం కల్పించబోతుందని కేంద్ర ప్రభుత్వం తెస్తున్న లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే రానున్న రోజుల్లో ఏ ఒక్క యజమాని నిజాయితీగా నిర్మాణ వ్యయాన్ని సరైన లెక్కలు చెప్పి దానికి తగిన చేస్‌ని చెల్లించబోడు అని ఆచరణలో వెల్ఫేర్ బోర్డు నిధులు లేమితో కునారిల్లుతాయని లేబర్ కోడ్‌లు అమలు అయితే భవన నిర్మాణ కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలని సూచించిన సంక్షేమ పథకాలు ఆపివేయబడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బ్రాహ్మణక్రాక బిసి కాలనికి పొజిషన్ సర్టిఫికేట్ల మంజూరుకు చర్యలుతీసుకోండి



**జలదంకి ,మే 15, ప్రభాతవార్త :** దాదాపుగ 45 ఏళ్ళకు పైబడి నివాసముంటున్న తమ స్థలాలకు సొజిషన్ సర్టిఫికేట్లు మంజూరుకు చర్యలుతీసుకొని ఆదుకోవాలని జలదంకి మండలం బ్రాహ్మణక్రాకగ్రామ బిసి కాలనీ వాసులు తహసిల్‌దార్ ప్రమీలకు విన్నవి ంచారు. ఆకాలనీవాసులు పెద్దసంఖ్యలో గురువారం తహసిల్దార్ కార్యాలయానికి విచ్చేసి తహసిల్‌దార్‌ను కలశారు. ఈసందర్భంగ వినతిపత్రం సమర్పించారు. గ్రామ పడమటివైపున ఉన్న కాలని బిసి కాలనీగ రూపాంతరమైన విషయాన్ని వివరించారు. అప్పట్లో నివేశన స్థలాలులేని పేదవారిని గుర్తించి ప్రభుత్వంవారు 85మంది లబ్దిదారులకుస్థలాలు మంజూరుచేశారని దీంతో నివాసాలు ఏర్పాటుచేసుకొని జీవనంసాగిస్తున్నామన్నారు. అప్పటినుంచి పంచాయతికి ఇంటిపన్ను కుళాయిపన్ను వంటివి చెల్లిస్తు పంచియతీకి అన్నివిధాల సహకరిస్తున్నామని తెలిపారు. ఈక్రమంలో స్థలాలకు పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరు కోరుతు ఇటీవల రెవెన్యూ అదికారులను సంప్రదిస్తే ఆకాలని ప్రాంతం అగ్రహారం కాకమ్మ చెరువు పోరంబోకుగ రికార్డులలో నమోదైవుందని కావున ఆభూమికి పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చేందుకు కుదరదని తెలియజేసినట్లు వారు వాపోయారు. ఈనేపద్యంలో ఇండ్లకు రుణాలు, పిల్లల భవిషత్ వంటివాటిని దృష్టిలో వుంచుకొని నివాసముంటున్న స్థలాల భూస్థితిని మార్పుచేసి పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని వారు కోరారు. స్పందించిన తహసిల్‌దార్ ప్రమీల పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని హామి ఇచ్చారు. వారి వెంట మండల తెలుగుదేశంపార్టి నాయకులు వంటేరు జయచంద్రారెడ్డి, కరియావుల అప్పలనాయుడు, బ్రాహ్మణక్రాక గ్రామ కమిటి అద్యక్షుడు పున్నం రోసిరెడ్డి, బూత్‌కమిటి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సాయి తదితరులు తహసిల్‌దార్‌కు పరిస్థితిని వివరించి సాయం చేయాల్సిందిగ విన్నవించారు.

## ముగిసిన ఎంసెట్ కోచింగ్ తరగతులు




**వింజమూరు, మే 15, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంసెట్ కోచింగ్ తరగతులు ముచ్చటగా మూడో బ్యాచ్ గురువారంతో ముగిశాయి. అకాడమీ డైరక్టర్ బి.సురేంద్ర రాజు మాట్లాడుతూ మా సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ స్థాపించి మూడు ఎంసెట్ కోచింగ్ బ్యాచ్‌లను దిగ్విజయంగా ముగించుకున్నామని గత రెండు బ్యాచ్‌లలో అధిక సంఖ్యలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు పొందాలని ప్రస్తుతం విద్యార్థులు ఎంతో చక్కగా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. భవిష్యత్తులో మా అకాడమీ మరి ఎంతో మందికి శిక్షణ ఇచ్చి వారి జీవితాలకు ఒక బంగారు బాటను వేస్తామని తెలిపారు. కావున మా విద్యా సంస్థను తల్లిదండ్రులు ప్రోత్సహించి తగిన సహకారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## వైభవంగా అలకలతోపు




**వింజమూరు, మే 15, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగునున్నాయి. అందులో భాగంగా గురువారం అలకల తోపు చోర సంవాదము లక్ష్మీ సంవాద కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ మారుతి అన్నదాన సమాజం తూర్పు వీది వారు ఉభయకర్తలుగా కార్యక్రమాలను జరిపించారు. ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. వేద పారాయణం నిత్య హోమాలు జరిపించి స్వామివారిని అమ్మవార్లను వేర్వేరుగా సర్వాంగ సుందరంగా స్వామివారి సర్వభూషణాలతో అమ్మవార్లను అలంకరించి పరుగు పందానికి సిద్ధం చేశారు. అమ్మవారు ఒక వైపు గుండా స్వామివారు మరో వైపు గుండా కొండపైకి చేరుకునే పరుగు పందాన్ని చూడ చూడవలసిందే కానీ చెప్పనలివి కాదు. దక్షిణ భారతదేశంలో ఏ పుణ్యక్షేత్రంలో కూడా లేనటువంటి అతిభక్తి పరవశమైన మధురమైన ఈ అలకలతోపు కార్యక్రమం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలోనే జరుగుతుంది. ముందుగా అమ్మవారి చేరినట్లయితే సర్వ సంపదలు సమకూర్తాయని స్వామి వారు ముందుగా చేరితే పాడి పంటలు సమృద్ధిగా అభివృద్ధి చెందుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసము అదే విధంగా చోర సంవాదము లక్ష్మీ సంవాద కార్యక్రమాలు కూడా విని భక్తులు తరించే సంఘటనలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలను ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# కామితార్ధ ప్రధాయని కామాక్షితాయి



## 17నుండి బ్రహ్మోత్సవాలు



**బుచ్చి మే 15 ప్రభాతవార్త** అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మలకు మూలపుటమ్మ ....కామితార్ధ ప్రధాయని కామాక్షితాయి... ఈ తల్లిని దర్శించు కున్నా..ఈ తల్లి చరిత్ర విన్నా సకలశుభాలు కలుగుతాయన్న భక్తుల అపారనమ్మకం.బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి ఆలయ చరిత్ర ఇలా వుంది. పావన పినాకిని నదీతీరాన ఎత్తైనప్రదేశంలో ప్రకృతి సోయగాలనడుమ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధి ఉంది.త్రేతాయుగమున కశ్యపు బ్రహ్మయజ్ఞం చేసిన యజ్ఞవాటికే నేటి జొన్న వాడగా వెలుగొందుతోంది.వాంచితార్ధ ప్రదాయని కామాక్షితాయిని జగద్గురువు ఆదిశంకరాచార్యులు పూజించారని పురణాలు చెబుతున్నాయి.బ్రహ్మర్షిఅయిన కశ్యపు బ్రహ్మ ఒకనాడు కర్మభూమియగు భూలోకమునకు వచ్చి వేదాద్రిని (నరసింహకొండ),పినాకిని నది ( పెన్నానదిని) దర్శించి ఆ ప్రదేశంలో యజ్ఞం చేసిన మంచిదని తలచి వేదాద్రికి పెన్నకు ఉత్తరమున ఉన్న భూమిని యజ్ఞనవాటికగా చేసుకొని .యజ్ఞం చేసే సమయంలో వెలువడిని తేజస్సు దశదిశలా వ్యాపించింది.ఆ తేజస్సు ను చూసి అన్ని లోకములు సో త్రం చేయసాగాయి. ఆస్తోత్రములతో పాటు ఆ తేజస్సు నుండి పరమేశ్వరుడు మల్లికార్జునుడుగా అవతరించినందున .జొన్న వాడ యందు ఆవిదంగా శ్రీమల్లికార్జునస్వామి అవతరిం చెడని సూతుడు చెప్పిగావిని శౌనకాది మహాము నులు శ్రీమల్లికార్జునస్వామిని పార్వతీదేవి (కామా క్షితాయి) ఏవిధంగా ఆయన వద్దకు చేరిందో తెలు పమని కోరారు.కైలాసమందు శివుని జాడతెలియక పార్వతీదేవి అన్వేషణ ప్రారంభించిం ది.చివరకు జొన్న వాడ చేరింది.ఉద్యానవనముగ వేంచేసియున్న పార్వతిదేవిని గుర్తించిన శ్రీమల్లికార్జన స్వామి వారు పార్వతీదేవిని చేరుకొని దేవి ఈ యజ్ఞ వాటిక వదలి వెళ్ళుటకు నాకు మనస్సు రాకున్నది కావునా నీవు కూడా ఇక్కడే కామాక్షి అను పేరున కొలువైఉండి భక్తులను రక్షించమని కోరారు. పరమేశ్వరుని కోరెకి మీరకు పార్వతీదేవి అనాటి నుండి కామాక్షితా యి గా భక్తుల కొర్కెలు తీరుస్తు అమ్మలగన్న అమ్మగా కీర్తింప బడుతుందని సూతుడు శౌనకాది మహాము నులకువివరించారు. ఈ వివరాలన్ని స్కందపురణం ఉత్తరాఖండమందు కామాక్షి విలాస ఘట్టమందు వివ రించారు. కామిక్షాతాయి భక్తులకు సప్నదర్శనము గా కొర్కెలు తీరుస్తు భక్తుల పాలిట కొంగుబం గాం మై విరాజిల్లుతొంది.ఆలయం పక్కన కశ్యపతీర్ధం వుంది. ఇందులో స్నానమాచరించిన అనారోగ్య వంతులు ఆరోగ్యవంతులు అవుతారని,సకల పాప పరిహారం జరుగుతుందని పురణాలు చెబుతున్నాయి.ఏటా బ్రహ్మత్స వల సమయంలో కళ్యాణ ఘట్టంలో ఎదురుకోల కార్యక్రమం అద్భుతంగా ఉంటుంది. శ్రీమల్లికార్జునస్వామి వారికి పెళ్లిపెద్దగా పార్వతీదేవి ఒక వైపు పెళ్లికుమార్తెగా కామాక్షితాయిని అత్యంత సుందరంగా అలంకరించి ఆమెను ఎదురుగావుంచి.దేవాదాయశాఖ అధికారు లు,ఉభయకర్తలు గంధం చల్లకొంటు నిర్వహించే కార్యక్రమం కన్నుల పండగగా ఉంటుంది. ఆసమయంలో వరుడుగా వున్న శ్రీమల్లికార్జున స్వామి ని,వధువుగా అలంకరించుకున్న కామా క్షితాయిని చూసిన ప్రతి తల్లిదండ్రికి ఇలాంటి కుమారుడు ఉంటే బాగున్న,ఇలాంటి కుమార్తె ఉంటే బాగుడు ను,ఇలాంటి అల్లుడు వుంటే బాగుండును .కామాక్షితాయి లాంటి కోడలు ఉం టే బాగుండును అన్న ఆలోచన తప్పక మదిలో కలుగుతుంది. ఆలయంలో భక్తులకోసం నిత్యాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు .ఏటా స్వామి వారి బ్రహ్మోత్సవాలు మే నెలలో రో హిణికార్తిలో నిర్వహిస్తారు. ఈబ్రహ్మో త్సవాలలో ధ్వజారోహణం అత్యంత కీలకమైనది.ఆరోజు కొడిముద్ద తిన్న దంపతులకు తప్పక సంతానం కలుగు తుందని,వి వాహం కాని వారికి వివాహం అవుతుందని, అనారోగ్య వంతులు ఆరోగ్యవంతులు అవుతారన్నది భక్తుల నమ్మకం.ఈఆలయంలో మరో ప్రత్యేకత కూడా ఉంది అమ్మవారి ఎదురుగా ఒక ధ్వజ స్తంభం,స్వామి వారి ఎదురుగా మరొక ధ్వజస్తంభం ఉంటుంది.అనేక మంది భక్తు లు అమ్మ వారి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద కొడిము ద్దలు తిని తరువాత పండంటి ఆడపిల్లని ఎత్తుకొని బ్రహ్మోత్స వాలకు వస్తుంటారు.అలాగే స్వామి వారి ధ్వజస్తంభం వద్ద కొడిముద్దలు తిన్న వారు మరసటి సంవత్స రానికి మగబిడ్డను ఎత్తుకొని వస్తారని అనేక మంది భక్తుల అపారనమ్మకం.విషయం తెలియని వారు రెండుసార్లు ఒక ధ్వజస్తంభం వద్ద కొడిముద్దలు తిని ఇద్దరు మగ పిల్లల్ని,లేదా ఇద్దరు ఆడపిల్లల్ని సంతానంగా పొంది విషయం తెలు సుకొని అవాక్కవుతుం టారు.ఈ కొడిముద్దకోసం రాష్ట్ర నలుమూల నుండి పెద్ద ఎత్తున భక్తులు వేలా దిగా తరలివస్తుం టారు.మే 17న ఆంకురారోహణం. 18న ధ్వజారోహణం,19 శేషవాహనం,20 పురుషామృగవాహనోత్స వం,21 సింహవా హనం,22 హంస వాహనం,23రావణాసేవ,24,వెండినంది సేవ,25 రథోత్స వం,సాయింత్రం గజసింహవాహనం 26 కళ్యాణోత్స వం,రాత్రికి తెప్పోత్స వం,27 ధ్వజఅవరోహణం,ఏకాంతసేవతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయి.ఆలయ ఇఒ సహాయ కమీషనర్,కార్యనిర్వహణాధికారి ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి, సేవాక మీటిఆ కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు.



## అశ్వవాహనంలో కోదండరాముడు



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతా చార్యుల ఆధ్వర్యంలో హోమం, అభిషేక పూజలను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయం దేవ స్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ ఉత్స వాల సందర్భంగా స్వామివారు అశ్వవాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం కోవూరు పురవీధుల్లో గ్రామోత్స వాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పూనూరు జగన్‌మోహన్‌రెడ్డి, పూనూరు హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## పొదుపు మహిళలు తప్పనిసరిగా చదువుకోవాలి

### - సమాజాభివృద్ధిలో చదువే కీలకం



**కోవూరు, మే 15, ప్రభాతవార్త** సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనించాలంటే తప్పనిసరిగా మహిళలు చదువుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ నాగాజు కుమారి తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని శివాజీ నగర్‌లో గురువారం సాయంత్రం పొదుపు మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇంకా పొదుపు గ్రూపులలో మహిళల్లో ఎవరైనా చదువుకోవాలనే ఆసక్తి ఉంటే అటువంటి వారికి వారు వీలు ఉన్న సమయంలో చదువు చెప్పించేలా తమ వంతు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా పొదుపు మహిళలు ఆన్‌లైన్ వ్యాపార లావాదేవీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. చేసే వ్యాపారాలు నమ్మకంగా నాణ్యతగా ఉండాలని సూచించారు. రానున్న ఆర్థిక సంవత్స రంలో పొదుపు మహిళలు ఎంత మేర రుణం అవసరమవుతుందో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. తీసుకున్న బ్యాంకు రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించేలా ప్రతి పొదుపు గ్రూపు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పొదుపు మహిళలు ఖాళీగా ఉన్న తమ స్థలాలలో కిచెన్ గార్డెన్ వైపు దృష్టి పెట్టాలన్నారు. ఇంట్లో ఖాళీగా ఉన్న పొదుపు మహిళలు ఇందుకూరుపేట గ్రామంలో ఇస్తున్న అరటి నార శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువత సిడాప్ శిక్షణ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రుణాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఏ విధంగా నమోదు చేసుకోవాలో పొదుపు మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఫైనాన్స్ శ్రీనివాసులు, ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, రాము, చైతన్య బాబు, శోభ, వీఓఏలు తదితరులు ఉన్నారు.

## సంగంలో అక్రమంగా తరలిస్తున్న చికెన్ వ్యర్థాల వాహనాలు అదుపులోకి తీసుకున్న పోలీసులు




**సంగం మే 15 ప్రభాతవార్త** సంగం మండలంలో అక్రమంగా తరలిస్తున్న చికెన్ వ్యర్ధాల వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఫిషరీస్ అధికారుల సమక్షంలో కొండ సమీపంలో చికెన్ వ్యర్ధాలను పోలీసులు గుంట తీసి పూడ్చించారు.వాహనాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంగం మండలానికి నిత్యం చెన్నై,బెంగుళూరుతదితర ప్రాంతాల నుండి రాత్రిళ్ళు ఈ వాహనాలు వస్తున్నాయి, పోలీసులు వీటిపైన మరింత దృష్టి పెట్టాల్సి న అవసరం ఎంతైన ఉంది.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, మే 15 ప్రభాతవార్త :** కోవూరులోని బైపాస్ రోడ్డులో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గుండా వెంకటరమణారెడ్డి సులోచనమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉమేష్‌రెడ్డి , మహిత దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుటుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పచ్చిపాల సు జాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికా ర్జునరెడ్డి, ఉన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా శ్రీహరి రెడ్డి



**విడవలూరు, మే 15, ప్రభాతవార్త :** మండలం వావిళ్ళ మాజీ ఎంపీటీసీ ఏటూరు శ్రీహరి రెడ్డికి టిడిపి మండల అధ్యక్షులుగా తిరుమల తిరుపతి దేవ స్థానం పాలకమండలి సభ్యురాలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తమపై ఎంతో మండల బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కస్టడీకి విలేకరులు



**కావలి, మే15 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని అమృతపథకం ఫైలాన్ ధ్వంసం కేసుకు సంబంధించి కావలి సబ్‌జైల్‌లో ఉన్న విలేకరులను 2వ పట్టణ పోలీసులు కస్టడీలోకి తీసుకుని గురువారం విచారిస్తున్నారు. పైలాన్ ధ్వంసం కేసులో ఇప్పటికి 12మందిపై పోలీసులు కేసు నమోదుచేయడం తెలిసిందే. వారిలో నలుగురు విలేకరులు అరెస్ట్ అయి కావలి సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు. అమృతపథకం ఫైలాన్ ధ్వంసం కేసులో ఇంకెంతమంది ఉన్నారో అన్న విషయాలను రాబట్టేందుకు సబ్‌జై ల్‌లో ఉన్న నలుగురు విలేకరులను కస్టడీలోకి తీసుకుని పోలీసులు విచారించడం తీవ్రసంచలనం సృష్టిం చింది. వైసిపిపాలనలో అమృతపథకం ఫైలాన్ ధ్వంసమైన కేసుకు సంబంధించి పోలీసులు విచారణను వేగవంతం చేయడం చర్చనీయాంశమైంది. అయితే,ఈ నలుగురు విలేకరులు చెప్పే సమాచారాన్నిబట్టి మరి కొంతమంది విలేకరులపై, వైసిపినేతలపై నాన్‌బైయిలబుల్ కేసులు నమోదు చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికి 12మందిపై కేసులుపెట్టగా ఇంకెంతమందిని ఈ కేసుల్లో చేరుస్తారో అన్న ఉత్కంఠత నెలకొనింది.

## నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇంటూరి



**కందుకూరు, మే 15, ప్రభాతవార్త** ఇటీవల హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుంటుబాన్ని పరామర్శించేందుకు నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి విచ్చేసినఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను గురువారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## అభివృద్ధికి అందరి సహకారం ఉండాలి : ఎమ్మెల్యే



**కొడవలూరు, మే 15 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల టీడీపీలో చేరిన పాతవంగల్లు పంచాయతీకి చెందిన నాయకుడు బెజవాడ యుగంధర్ సింగ్ నెల్లూరు నగరంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యాచ రణపై చర్చించారు.రానున్న పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ బలోపేతానికి శ్రమించాలని, సమస్యలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో గ్రూపులు లేకుండా అందరూ కలిసికట్టుగా కొడవలూరు మండల ఇంచార్జ్ శ్రీహరిరెడ్డి నేతృత్వంలో ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం యుగంధర్ సింగ్ అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు శంకర్ రెడ్డి, వల్లెపు వెంకటేశ్వర్లు, మధు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పవన్, మల్లి బాబు, మన్యం నిరంజన్ బాబు, గుంజి వెంకయ్య, గుంజి అంకయ్య, కలిచేటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను కలిసిన మాలేపాటి, శివప్రసాద్, నాగేశ్వరరావు




**నెల్లూరు, మే15, ప్రభాత వార్త-వైద్యం** ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని ఆయన నివాసంలో ఆంధ్రప్ర దేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటి బోర్డు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, డీసీఎంఎస్ చైర్మన్‌లుగా నియమితులైన డాక్టర్ జెడ్ శివప్రసాద్, మాలేపాటి సుబ్బానాయుడు, గంగోడు నాగేశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అబ్దుల్ అజీజ్‌ను సత్కరించారు. అబ్దుల్ అజీజ్ వారిని సత్కరించారు. వారితో పాటు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు మురళి, కన్నబాబు ఉన్నారు.

## కార్పొరేషన్ ఆధ్వర్యంలో పశుపక్షాదు లకు తాగునీరు



**నెల్లూరు కార్పొరేషన్,మే 15 ప్రభాతవార్త:**తీవ్రమైన వేసవి కాలపు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పశుపక్షాదులకు తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో కమిషనర్ వై.ఓ నందన్ ఆదర్శమైన నిర్ణయం తీసుకున్నారు. నగరంలోని మహాత్మా గాంధీ నగర్, జి.ఎన్.టి రోడ్డు, జర్నలిస్టు కాలనీ తదితర ప్రాంతాలలో రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్యన సిమెంటు తొట్లను ఏర్పాటు చేసి వీధి జంతువులు, పక్షులకు దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీటిని ఏర్పాటు చేశారు. క్రమం తప్పకుండా తాగునీటి తొట్టెలను శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని ప్రతిరోజు అందించాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు.

## శుద్ధి నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలు

### - కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 15 ప్రభాతవార్త:**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అల్లీపురం, జనార్ధన్ రెడ్డి కాలనీ మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేయబడిన నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలను అందుకుంటున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆ సెట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు కమిషనర్ ను ఆయన చాంబర్లో గురువారం కలుసుకొని ప్రతిపాదనలపై చర్చించారు. కృష్ణపట్నం పోర్టు, జెన్కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి సరఫరా చేసేందుకు సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించారని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని విద్యుత్ అవసరాలకు తగినట్లుగా సమీప గ్రామాల్లోని విశాలమైన మైదానాలలో పెద్ద సంఖ్యలో సోలార్ ప్యానల్ లను ఏర్పాటు చేసి నగరానికి విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనలు కూడా సంస్థ నుంచి అందుకున్నామని కమిషనర్ తెలిపారు. ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకొని ఉన్నామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సంస్థ డొమైన్ హెడ్స్ రాజేష్ బాబు, సుధీష్, మేనేజర్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## మత్స్యకార సామాజికవర్గ విద్యార్థులకు

### శ్రీ గంగా సరస్వతి పురస్కారం




**నెల్లూరు కలెక్టరేట్, మే 15, ప్రభాతవార్త** 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని మత్స్యకార సామాజికవర్గ విద్యార్థులకు శ్రీ గంగా సరస్వతి పురస్కారం - 2025 పేరిట అవార్డులను అందించే భక్తాని శ్రీనివాసులు శ్రీ లక్ష్మి నరసింహ సీడ్స్ వారి సౌజన్యంతో మత్స్యకార నేతలు కొండూరు పాలిశెట్టి, పామంజి శేషయ్య, గోవిందల ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమం నెల్లూరు నగరంలోని శ్రీ రవీంద్ర నాథ్ ఠాగూర్ ఫంక్షన్ హాల్ (కస్తూరి దేవి స్కూల్) నందు జరుగగా, శాసనమండలి సభ్యులు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసిన బీద, వారు చదువులలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. గొప్ప కార్యక్రమం చేపట్టిన కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

## ఒకవైపు వేదపండితుల మంత్రోచ్ఛారణలు

### మరోవైపు సామూహిక మహిళలచే కుంకుమ పూజలు



**కావలి, మే15 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పునఃప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్స వాలలో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఒకవైపు శృంగేరిపీఠానికి చెందిన వేదపండితులు మంత్రోచ్ఛారణలు ఒకవైపు, సామూహికంగా మహిళలు కుంకుమ పూజలు మరోవైపు జరగడంతో ఒక్కసారిగా కావలి భక్తిపారవశ్యంలో మునిగింది. శృంగేరి పీఠానికి చెందిన ప్రముఖ వేదపండితులు సందీప్‌శర్మ సారథ్యంలో విశేష హో మపూజలు జరిగాయి. ఉదయం 8:30 గంటల నుంచి గురుప్రార్థన, ఆవాహిత దేవతాపూజలు, చతుర్వేద పారాయణం, నవగ్రహహోమం, దక్షిణామూర్తిహోమం, సరస్వతిహోమం, మహాస్నపనము, నేత్రోనమాల ను, మహామంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణలు జరిగాయి. రాత్రికి ఆవాహిత దేవతాపూజ, దాన్యదివాసము, పుష్పదివాసము, ఆవాహిత దేవతాహోమము, మూలమంత్రహవనములు, మహామంగళహారతి, మంత్రపుష్పం, చతుర్వేదసేవ, తీర్థప్రసాదవినియోగ కార్యక్రమాలతో కావలిపట్టణం వేదమంత్రాల, శ్రీవాసవిమాత నామస్మరణహోరులో మారుమ్రోగింది. వందలాదిమంది మహిళలు ఒకే కలర్ దుస్తులు ధరించి సామూహిక కుంకుమార్చన పూజలు చేయడం కావలిని ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ శాశ్విత గౌరవఅధ్యక్షులు, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ, ఆలయ కమిటి అధ్యక్షులు ఒలేటి నాగేశ్వరరావు, ఆలయ కమిటి బాధ్యులు, ఆలయ కమిటి మహిళలు పాల్గొన్నారు.

## బుచ్చి టిడిపి అధ్యక్షులుగా గుత్తా ,రూరల్‌కి జగదీష్ గౌరవాధ్యక్షులుగా టంగుటూరు మల్లికార్జునరెడ్డి





**బుచ్చి మే 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం టౌన్ అధ్యక్షులుగా గుత్తా శ్రీనివాసుల్ని నియమిస్తు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అలాగే బుచ్చి రూరల్ టిడిపి అధ్యక్షులుగా బెజవాడ జగదీష్‌ని ప్రకటించారు.బుచ్చి మండలం టిడిపి గౌరవాధ్యక్షులుగా టంగుటూరు మల్లికార్జు నరెడ్డిని నియమిస్తు ఆదేశాలు జారీ చేశారు. ఈ సారి టిడిపి మండల కమీటిలో అందరు కొత్తవారు కావడం విశేషం.